విజేత
RNI NO :- TELTEL/2021/81079
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల పాఠకుల మన్ననలు పొందిన విజేత దిన పత్రిక లో పని చేయుటకు తెలంగాణ . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి బ్యూరో ఇంచార్జీ ,స్టాఫ్ రిపోర్టర్ లు .నియోజకవర్గ రిపోర్టర్ లు . మండల రిపోర్టర్ లు గా పని చేయుటకు ఆసక్తి ఉన్న . అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్.
ఎడిటర్: డా. బి అనిల్ కుమార్ 7702866685 . 9059324231
www.aksharavijetha.com
epaper.aksharavijetha.com

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
తెలంగాణ

B. ANIL KUMAR
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com, epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
సంప్రదించుటకు : 7702866685, 9059324231

సంపుటి :04 | సంచిక 339 | హైదరాబాద్ | సంపాదకులు బి అనిల్ కుమార్ | మంగళవారం | 29-07-2025 | పేజీలు:12 | వెల:6.00

# ఆ నిధులు పక్కదారి పట్టించారు..

- ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలి
- కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి
- మైదాన ప్రాంతాలకు తరలించవద్దు
- కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్

2



**అక్షర విజేత,హైదరాబాద్:** గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి

# రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు కానీ...

సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహారం అందలేదన్న హరీశ్ రావు
బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు
పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి


2



# తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు జడ్జిల నియామకం

దేశంలోని పలు హైకోర్టులకు 19 మంది జడ్జిలు, అదనపు జడ్జిల నియామకం
జడ్జిలు, అదనపు జడ్జీల నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
వెల్లడించిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్

2




# ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్నచిన్న విషయాలు పట్టించుకోకూడదు

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్
లోక్ సభలో చర్చ
ఆపరేషన్ సిందూర్ పై సభకు వివరాలు తెలిపిన రాజ్ నాథ్ సింగ్




**అక్షర విజేత,డెస్క్:**పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్ ను కాళ్లబేరానికి తీసుకువచ్చిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. మే 7న చేపట్టిన ఈ ఆపరేషన్ లో భారత్

2


# పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం.. ప్రధాన సూత్రధారి ఖేల్ ఖతం

ఉగ్రవాదుల పై భారత భద్రతా దళాల ప్రతీకారం
'ఆపరేషన్ మహదేవ్' చేపట్టిన బలగాలు..
పహల్గామ్ ఉగ్రవాదులు ముగ్గురు హతం





**అక్షర విజేత,శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న 26 మంది టూరిస్టులను అమానుషంగా కాల్చిచంపిన ఉగ్రవాదులపై భారత భద్రతా దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్‌లో ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారు. శ్రీనగర్‌లోని మౌంట్ మహదేవ్ సమీపంలో ముగ్గురు పాక్ ఉగ్రవాదులు ఉన్నట్టు సమాచారం అందడంతో ఆ ప్రాంతాన్ని ఇండియన్ ఆర్మీ, జమ్మూ కశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్



# భారత్-పాకిస్థాన్ సహా ఆరు యుద్ధాలు ఆపేశాను
# ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు

2



భారత్-పాక్ యుద్ధంలో జోక్యం చేసుకున్నానని మరోసారి ట్రంప్ వ్యాఖ్య
నేను లేకుంటే ఆరు పెద్ద యుద్ధాలు జరిగేవన్న ట్రంప్
యుద్ధం చేస్తే వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోనని చెప్పానని వ్యాఖ్య

# పక్కదారి పట్టించారు..

మొదటి పేజీ తరువాయి

వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్నచిన్న విషయాలు పట్టించుకోకూడదు

మొదటి పేజీ తరువాయి

తిరుగులేని విజయం సాధించిందని, ఇంత భారీ ఆపరేషన్ చేపట్టినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదని అన్నారు. భారత సైన్యం ఘనతలను విపక్షాలు తక్కువ చేసి మాట్లాడడం సరికాదని హితవు పలికారు. ఉధంపూర్, భుజ్ సైనిక స్థావరాలకు వెళ్లి తాను ప్రత్యక్షంగా చూశానని, కానీ విపక్షాలు మన సైనిక సత్తాను ప్రశ్నిస్తుండడం బాధాకరమని రాజ్ నాథ్ పేర్కొన్నారు.

రాజ్ నాథ్ వ్యాఖ్యల ముఖ్యాంశాలు

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది. పాక్ లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆపరేషన్ నిర్వహించాం.

పీఓకే, పాక్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. 7 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి.

ఆపరేషన్ సిందూర్ కేవలం 22 నిమిషాల్లోనే ముగిసింది.

కానీ ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం మనపై ప్రతీకార దాడులకు దిగింది. దాంతో మన సైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. పాక్ అస్త్రాలను మన రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుని, తిప్పికొట్టాయి.

మన దాడుల్లో పాక్ గడ్డపై ఓ మిస్సైల్ లాంచింగ్ స్టేషన్ ధ్వంసమైంది.

మన వాయుసేన పరాక్రమంతో పాక్ వణికిపోయింది. త్రివిధ దళాలు సమన్వయంతో సాగించిన దాడులకు పాక్ వద్ద సమాధానం లేకపోయింది. దాంతో కాళ్లబేరానికి వచ్చింది.

ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ సైనికాధికారులు పాల్గొన్నారు. అదీ పాక్ చరిత్ర. ఉగ్రవాదాన్ని పాక్ పెంచి పోషిస్తోందనడానికి అదే బలమైన నిదర్శనం.

1999లో శాంతిని కోరుతూ అటల్ బిహారీ వాజ్ పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. కానీ ఆనాడు వాజ్ పేయి కఠిన నిర్ణయం తీసుకుని ఉంటే పాకిస్థాన్ ఆ మర్నాటి సూర్యోదయం చూసేది కాదు.

## రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు కానీ...

మొదటి పేజీ తరువాయి

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

## భారత్-పాకిస్థాన్ సహా ఆరు యుద్ధాలు ఆపేశాను ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

'ఆపరేషన్ సిందూర్' నిలిచిపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు పాత పాట పాడారు! భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు తాను సరైన సమయంలో జోక్యం చేసుకున్నానని వ్యాఖ్యానించారు. తాను జోక్యం చేసుకోకపోతే రెండు దేశాలు ఈపాటికి యుద్ధం చేస్తూ ఉండేవని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో కలిసి ఆయన స్కాట్లాండ్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా తాను ఆరు యుద్ధాలను నివారించానని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల కాల్పుల విరమణలు కొనసాగుతున్నాయని ట్రంప్ పేర్కొన్నారు."నేనే లేకుంటే ఆరు పెద్ద యుద్ధాలు జరుగుతుండేవి. ఇందులో భారత్–పాకిస్థాన్ అతి పెద్దది. ఎందుకంటే ఈ రెండు అణ్వస్త్ర దేశాలు. ఒకవేళ అణ్వస్త్రాలు ప్రయోగిస్తే యుద్ధం విస్తరించడం, అణుధూళి వ్యాప్తి వంటి ఘోర పరిస్థితులు ఉండేవి. భారత్, పాక్ దేశాలకు చెందిన నేతలు నాకు బాగా తెలుసు. యుద్ధం చేసుకోవాలనుకుంటే వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోనని స్పష్టం చేశాను" అని పునరుద్ఘాటించారు. భారత్–పాక్ యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ ఇదివరకే పలుమార్లు వ్యాఖ్యానించారు.

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం.. ప్రధాన సూత్రధారి ఖేల్ ఖతం

మొదటి పేజీ తరువాయి

బలగాలు చుట్టుముట్టాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులూ హతమైనట్టు అధికార వర్గాలు సోమవారం నాడు తెలిపాయి. వీరిలో ఒకరిని లష్కరే టాప్ కమాండర్ సులేమాన్ షా అలియాస్ ముసా ఫౌజీ గా గుర్తించారు.పహల్గాం ఉగ్రకుట్ర వెనుక ముసా ప్రధాన సూత్రధారి అని అధికార వర్గాలు వెల్లడించాయి. గతేడాది శ్రీనగర్–సోన్‌మార్గ్ హైవేపై జడ్ మోడ్ టన్నెల్ నిర్మాణంలో ఉన్న కార్మికులపై కాల్పులు జరిపి ఏడుగురిని పొట్టనబెట్టుకున్న ఘటనలో ముసా ప్రమేయం ఉంది. కాగా, ఎన్‌కౌంటర్ స్థలం నుంచి 17 గ్రనేడ్లు, ఒక ఎం–4 కార్బైన్, రెండు ఏకే–47 రైఫిల్స్‌ను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

**ఆపరేషన్ ఎలా జరిగిందంటే..**

దాచీగమ్ అడవుల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్టు స్థానికులు కొందరు ఈనెల మొదట్లో ఆర్మీకి సమాచారం అందించారు. దీంతో 14 రోజులుగా లష్కరే, జైష్ ఉగ్రవాదుల కదలికలపై నిఘా ఉంచారు. వారి కదలికలను కనిపెట్టేందుకు రెండ్రోజుల క్రితం శాటిలైట్ కమ్యూనికేషన్ తిరిగి యాక్టివేట్ చేశారు. అనంతరం పలు ఆర్మీ టీమ్‌లను దాచీగమ్ అడవులకు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 11.30 గంటలకు ముగ్గురు టెర్రరిస్టుల కదలికలను గుర్తించారు. అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆ ముగ్గురినీ మట్టుబెట్టారు. గత నెలలో పర్వయిజ్ జోథర్, బషీర్ అహ్మద్ అనే ఇద్దరు స్థానికులను అరెస్టు చేసింది ఎన్ఐఏ. పహల్గాం ఉగ్రవాదులకు వీరు ఆశ్రయమిచ్చినట్టు గుర్తించారు.

## తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు జడ్జిల నియామకం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులు నియమితులయ్యారు. దేశంలోని పలు హైకోర్టులకు చెందిన 19 మంది న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తుల నియమకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం పలువురు న్యాయవాదులు, జ్యుడీషియల్ ఆఫీసర్లను న్యాయమూర్తులుగా, అదనపు న్యాయమూర్తులుగా నియమించాలని సిఫార్సు చేసింది. దీనికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.ఈ మేరకు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ప్రకటన విడుదల చేశారు. నియామకం పొందిన 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులుగా గౌస్ మీరా మొహియుద్దీన్, చలపతిరావు సుద్దాల, వాకిటి రామకృష్ణారెడ్డి, గడి ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. వీరితో పాటు మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు న్యాయమూర్తులు, నలుగురు అదనపు న్యాయమూర్తులు, గౌహతి హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు నియమితులయ్యారు.

## షాబాద్‌లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



అక్షర విజేత షాబాద్:

ప్రభుత్వ ధ్యేయం ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. షాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో సియంర్ఫ్ చెక్కుల పంపిణీ, వనమహోత్సవం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి అర్హుడికి నూతన రేషన్ కార్డు మంజూరు చేసి, సన్న బియ్యం ద్వారా వారి కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం," అని తెలిపారు. అనంతరం షాబాద్ మండలానికి చెందిన లబ్దిదారులకు రూ.4,03,000 విలువైన 10 సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ ,రాహుల్ ద%శీ%డు , ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పూర్తికాని తుమ్మలూరు రోడ్డు



**సమస్యల పరిష్కారం కోసం అడిషనల్ కలెక్టర్ ని కలిసిన తుమ్మలూరు గ్రామ యువకులు.**

**మూడు సంవత్సరాలు దాటినా పూర్తి కానీ తుమ్మలూరు గ్రామ రోడ్డు పనులు.**


అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ ప్రజలకి రోడ్డు సమస్య గత మూడు సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతుంది. రోడ్డు కి సంబంధించి కొత్తగా రోడ్డు వేయడానికి 2022 లో 14.20 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులు నిలిపివేయడంతో గతంలోను గ్రామ యువకులు రోడ్డు పైన ధర్నా చేసి, సంబంధిత అధికారులకి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,కి, ఆర్ %డ% బి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి గారికి, అలాగే తెలంగాణ ఆర్ %డ% బి చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్, దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టర్ పైన వత్తిడి తెప్పించి రోడ్డు పనులు పూర్తి చేయడం కోసం కృషి చేయటం జరిగింది.కానీ ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ రోడ్డు సమస్య ఇంకా పూర్తి కావడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వలన ఇంకా దాదాపు 500 మీటర్స్ రోడ్డు పనులు పెండింగ్ లోనే వదిలేసారు. ఈ పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలమయం అవ్వడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.సంబంధిత అధికారులకి, కాంట్రాక్టర్ కి, జిల్లా అధికారులతో మాట్లాడిన ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈరోజు గ్రామ యువకులు యాదగిరి, తన మిత్ర బృందంతో కలిసి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ని కలవడం జరిగింది.ఈ రోడ్డు వలన గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించి త్వరగా రోడ్డు సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలనీ కోరడం జరిగింది.అలాగే గతంలో పూర్తి చేసి రోడ్డు పనులకి సంబందించి కూడా సేఫ్టీ గార్డ్స్, హెచ్చరిక బోర్డులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వెంటనే ఆ పనులు కూడా పూర్తి చేయాలనీ కోరడం జరిగింది.



అడిషనల్ కలెక్టర్ గారు స్పందిస్తు సంబంధిత జిల్లా జిల్లా అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్య వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వటం జరిగింది.తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో బయో సైన్స్ టీచర్ కోసం వినతి పాఠశాలలో ఉన్న సైన్స్ టీచర్ ని బదిలీ చేసి మళ్ళీ తిరిగి భర్తీ చేయడం మరిచిన జిల్లా విద్యాశాఖ అధికారులు తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం సైన్స్ టీచర్ బదిలీ అవ్వడంతో ఆ టీచర్ పోస్ట్ లో ఇంతవరకు ఎవరిని భర్తీ చేయలేదు. పాఠశాలలో సైన్స్ టీచర్ లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సైన్స్ టీచర్ కి సంబందించిన సమస్యని కూడా ఈరోజు గ్రామ యువకులు అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్,కి వివరించటం జరిగింది.గత సంవత్సరం నవంబర్ నెలలో సైన్స్ టీచర్ ట్రాన్స్ఫర్ అయ్యారని అప్పటి నుండి ఆ టీచర్ పోస్ట్ కాళిగా ఉండటంతో పాఠశాల విద్యార్థుల సమస్యని అర్థం చేసుకున్న అడిషనల్ కలెక్టర్ గారు వెంటనే డి ఈ ఓ శశిందర్ రెడ్డి,తో మాట్లాడి డెప్యూటేషన్ పైన సైన్స్ టీచర్ ని తుమ్మలూరు పాఠశాలకి పంపించాల్సిందిగా ఆదేశించటం జరిగింది. కలెక్టరేట్ లో జరిగిన ప్రజవానిలో అడిషనల్ కలెక్టర్ ని కలిసిన వారిలో గ్రామ యువకులు కటికెల.యాదగిరి, గట్టగళ్ల. శ్రీను, కోమిడి.కళ్యాణ్ రెడ్డి, మహమ్మద్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 119 ఫిర్యాదులు



- ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 119 ఫిర్యాదులు వచ్చాయని ఆయన అన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ భూ సమస్య లు, భూ సర్వే , పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పులిమడుగు వద్ద గల నేషనల్ హైవే-అండర్ బ్రిడ్జి క్రింద మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి




అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గల పులిమడుగు గ్రామంలోనీ నేషనల్ హైవే అండర్ బ్రిడ్జి కింద మతిస్థిమితం లేని వ్యక్తి మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని పరిశీలించి మంచిర్యాల లోనీ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందనీ ఏ ఎస్ ఐ వెంకన్న తెలిపారు. మరణించిన వ్యక్తి వయసు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్యలో ఉండి,నలుపు రంగు స్వెటర్, గోధుమ కలర్ టీ షర్ట్, ఎరుపు రంగు టీ షర్ట్, గోధుమ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు, అతని వివరాలు తెలిసినవారు ఈ క్రింద ఇవ్వబడిన నెంబర్లకు తెలియజేయగలరనీ ఏ ఎస్ ఐ అన్నారు. రామకృష్ణాపూర్ ఎస్సై 8712656572,ఏఎస్ఐ 9441278634,

# ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్



అక్షరవిజేత, దుగ్గొండి
నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అన్నారు.దుగ్గొండి మండలం గుడ్డేలుగులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు గుండెకారి సునీల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టగా దర్వాజా అధిరోహణ వారి కుటుంబ సభ్యులతో కలిసి చేపట్టగా,ఈ కార్యక్రమానికి దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ గుడ్డెలుగులపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీతో కలిసి హాజరై దర్వాజా అధిరోహణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అన్ని గ్రామాలలో మొదలయ్యాయని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలో మొదటి విడత డబ్బులు జమ కావడం జరుగుతుందని,ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోక్లస్టర్ ఇంచార్జ్ మట్ట రాజు, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి జంగిలి రవి,గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి నగేష్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తొర్రురు రవి,బొబ్బరోణిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నారపు రాజు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల కళాకీర్తి జాతీయ పురస్కారం అందుకున్న చిన్నారి సమీక్ష

### – అలనాటి మహానటిని మరిపించిన చిన్నారి.



అక్షర విజేత రామకృష్ణాపూర్
విశాఖపట్నంలోని శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 27 జులై 2025 న శుభం ఫంక్షన్ హాల్లో 150వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారి ఇ.సమీక్ష నృత్య ప్రదర్శన చేసి అందర్నీ అలనాటి మహానటిని గుర్తుచేసింది. తనను కళా రంగంలో గుర్తించి వివిధ రంగాలలో ముందంజలో గుర్తించండం చిన్న వయసులోనే కూచిపూడి, జానపదం, కరాటే, యోగ, కర్ర సాము, తదితర విద్యలో విశేష ప్రతిభ కనబరిచి దేశవ్యాప్తంగా అనేక ప్రదర్శనలిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా అందరి మన్ననలు పొందిన సమీక్ష ప్రతిభను గుర్తించి తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చర్ అసోసియేషన్, ఆధ్వర్యంలో మహానటిగా గుర్తించి బాల కళాకీర్తి జాతీయ పురస్కారం అవార్డు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ చైర్మన్ శ్రీశ్రీ కళావేదిక కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారధి. జాతీయ మీడియా ప్రతినిధి ఎస్.అమ్ము బమ్మిడి, రాష్ట్ర మహిళా జిల్లా అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి, సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ ఇ.మెర్సీ రాణి, అవార్డు అందుకున్న చిన్నారి సమీక్ష శ్రీశ్రీ కళావేదికకు అలాగే తన గురువులందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు సత్తా చాటడం ఖాయం

### బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తలారి శ్రీనివాస్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తలారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తలారి శ్రీనివాస్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, కెసిఆర్ ప్రభుత్వంలో గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండేవని, నిత్యం ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేసేవారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలన్నీ అపరిశుభ్రంగా మారాయని, వర్షాలు పడడంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. ధారూర్ మండల పరిధిలోని ఉన్న గ్రామాలలో వెంటనే గడ్డి మందును పిచికారి చేయాలని, ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని, కెసిఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెద్దుల్లాగా పరిగెత్తాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో గ్రామాలన్నీ నిధులలేమితో అపరిశుభ్రంగా మారాయని అన్నారు.

# ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ )రాష్ట్ర అధ్యక్షులుగా తేలే రాకేష్

### హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో ఏకగ్రీవ ఎన్నిక



అక్షర విజేత ఖమ్మం:-
ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం జిల్లాకు చెందిన తేలే రాకేష్ హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

తేలే రాకేష్ ఖమ్మం నగరంలో ప్రగతిశీల యువజన సంఘం ఉద్యమ ప్రస్థానాన్ని 2014లో ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ 2016లో నగర కోశాధికారిగా, డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ, ఉద్యమ అవసరాల రీత్యా కామేపల్లి ప్రాంతానికి వెళ్లడం జరిగింది. తర్వాత 2021 లో జిల్లా కార్యదర్శిగా, 2022లో ఆర్మూర్ లో జరిగిన జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, 2023 అక్టోబర్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసి, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిక్కుల భరత్ రాష్ట్ర నాయకులుగా ప్రేమ్ సింగ్ లు ఎన్నికయ్యారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం యువతను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యాయి అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోట్ల ఉద్యోగాలు అందించి నిరుద్యోగం లేకుండా చేస్తామని ప్రకటన కేవలం నోటి మాటలకు ప్రకటనలకే పరిమితమైంది తప్ప ఆచరణలో లేదని తెలిపారు. తక్షణమే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని లేని పక్షంలో ప్రగశీల యువజన సంఘం నిరుద్యోగ సమస్య పరిష్కారానికై పోరాటాలు విస్తృతం చేస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యువతను డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలకు అలవాటు చేసి వారి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. తక్షణమే మత్తు పదార్థాల అరికట్టి మత్తు పదార్థాలు పంపిణీ చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. దేశంలో యువత ప్రశ్నించే తత్వాన్ని పెంచడం కోసం పాలకవర్గాలు అనుసరిస్తున్న యువత వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాల రూపకల్పన చేస్తామన్నారు.

# ఎండి సలీంకు శాలువాతో సన్మానం



అక్షర విజేత ఇల్లంతకుంట:
జాతీయ సంగీత కళాకారుల సంఘం హైదరాబాదులో డాక్టర్ మంగళంపల్లి మురళీకృష్ణ 95వ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలనికి చెందిన ఎండి సలీం కు సోమవారం జాతీయ నాయకులు డాక్టర్ చెన్నారావు, జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ,గోవింద శర్మ,ఎండి సలీంని శాలువాతో మెడల్స్ తో సత్కరించడం జరిగినది.జాతీయ బ్యాండ్ కళాకారునిగా రచన సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎండి సలీం బ్యాండ్ కళాకారునిగా సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ చెన్నారావు చెన్నారావు, జాతీయ అధ్యక్షులు,సభాధ్యక్షులు రమణాచారి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుక దేవయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రచార కార్యదర్శి పెద్ద దేవయ్య, వేములవాడ క్యాషియర్ వైలారం శంకరయ్య,తదితరులు, పాల్గొన్నారు.

# మల్లారెడ్డి యూనివర్సిటీ ఒరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో ఉన్న మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ నిర్వహించిన ఒరియెంటేషన్ ప్రోగ్రామ్ 2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా యూనివర్సిటీలో చేరిన విద్యార్థినీ విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ ప్రసంగించారు. చదువు ద్వారా జీవితాన్ని ఎలా మెరుగుపర్చుకోవాలో వివరించారు. విద్యకు ప్రాధాన్యం ఇస్తూ, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అడ్డువిరామం లేకుండా ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.






# కల్వకుంట్ల తారక రామారావు దిష్టిబొమ్మ దహనం..!

అక్షర విజేత, సంగెం/హన్మకొండ

సోమవారం నాడు సంగెం మండల కేంద్రంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సంగెం మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిన్న పరకాల టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి చేపట్టిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మాట్లాడుతూ.. చేసిన అనుచిత మరియు అహంకారపూరిత వ్యాఖ్యల ఖండిస్తూ ఈరోజు సంగెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో కేటీఆర్ దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాదవరెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ ధర్మారెడ్డి నిజా నిజాలు తెలుసుకోకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ముక్త కంఠంతో ఖండించడం జరిగింది. కేటీఆర్ ధర్మారెడ్డి కి దమ్ము ధైర్యం ఉంటే ప్రజల్లోకి వచ్చి ఘటన ఎక్కడైతే జరిగిందో ఘటన జరిగిన నల్లబెల్లికి రా వచ్చి అక్కడ జరిగిన యూరియా అక్రమ రవాణా జరుగుతుంటే... దాన్ని కాంగ్రెస్ పార్టీ వాళ్లు అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న యూరియా బస్తాలను అడ్డుపడి అట్టి బస్తాలను గ్రామపంచాయతీ వారికి అప్పజెప్పి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి దానిపై సరైన విచారణ జరిపి దోషులను శిక్షించే విధంగా చేసినారు. అట్టి విషయం పై కేటీఆర్ పూర్తిస్థాయిలో తెలుసుకోకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని బదనాం చేసే విధంగా తన అహంకార పూరిత వైఖరితో తో మహిళా సమాజాన్ని నమ్మించే ప్రయత్నంలో మహిళా రైతుపై కాంగ్రెస్ ప్రభుత్వం వారు నాన్ బేలబుల్ కేసు పెట్టినారని వ్యాఖ్యానించడం సిగ్గుచేటు కానీ అది నిజమో కాదో తెలుసుకొని అసలు మహిళపై కేసే కాలేదు, కావున పోలీస్ స్టేషన్లో అలాంటివి ఏమన్నా మహిళపై కేసు పెట్టారో లేదో తెలుసుకోకుండా కేటీఆర్ నిజా నిజాలు తెలుసుకోకుండా అసత్య పు మాటలు మాట్లాడడం సిగ్గు చేటు అని





దొంగే దొంగ దొంగా అని అరిచినట్టుగా ఉంది. అంతే కానీ అక్కడ జరిగిన వాస్తవం ఏందంటే టీఆర్ఎస్ వాళ్లే అట్టి యూరియా బస్తాలను పిఎసిఎస్ సొసైటీ గోదాం నుండి దొంగతనంగా తీసుకు వెళ్లిన యూరియా బస్తాలను దుకాణం నుండి తీసుకువెళ్లడం జరిగింది అని చెబుతున్నాడు. అంటే తను అసలువిషయం తెలుసుకోకుండా ఎంత అజ్ఞానంతో మాట్లాడుతున్నాడో మతితప్పి మాట్లాడుతున్నాడో అర్థం కావడంలేదు తను చేసిన వ్యాఖ్యలపై సంగెం మండల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మా ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వం నిజాయితీగా రైతులకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం ప్రతి రైతు బాగుకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం ద్వారా రైతుల మోకాల్లో సంతోశాన్ని చూడలేక మీరు ఓర్పుకోలేకపోతున్నారు దానికి త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు మరియు ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు. మా ప్రజా ప్రభుత్వంపై ఇలాంటి అబాండాలు వేసి కాంగ్రెస్ పార్టీని కావాలని బదనాం చేయాలని చూస్తే రాబోయే ఎన్నికలలో ప్రజలు కేటీఆర్ మరియు టిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికలలో నిలబడే అభ్యర్థులకు తగిన బుద్ధి చెబుతారని ఏచ్చరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి మరియు నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్పల్లి రమేష్ గారు మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు నరసింహ నాయక్ మాజీ సర్పంచులు కిషోర్ గ ఇండ రవి మేకల అనిల్ గోపతి రవి జగన్నాచారి కవిత ఆగపాటి రాజు.. ఎండి పాషా. అంజన్ రావు. పులి సాంబయ్య మండల పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మహిళ నాయకురాలు వివిధ గ్రామాల ఇన్చార్జిలు పాల్గొనడం జరిగింది.

# నగరంలోని మూడు ప్రధాన ఆలయాల ఛైర్మన్ల పదవీ ప్రమాణ స్వీకారం

**– ఛైర్మన్ల పదవీ స్వీకార వేడుకల్లో హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎపుడెపుడా అని ఎదురు చూస్తున్న నగర ప్రధాన ఆలయాల ఛైర్మన్లు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారణంతో ఆలయాలు కలకలలాడాయి. నిజామాబాద్ నగరంలోనగల ప్రధాన ఆలయాలకు ఛైర్మన్లు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకరణ గావించారు. సోమవారం నగరంలోని జెండా బాలాజీ ఆలయ కమిటీ, శంభుని గుడి ఆలయ కమిటీ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీల పాలకవర్గ సభ్యులతో సంప్రదాయబద్దంగా పూజ అర్చనల అనంతరం ఆయా ఆలయాల ఛైర్మన్లు, పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో మేళవాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ పట్టణ కేంద్రంలోనీ పలు దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ గా లవంగ ప్రమోద్ కుమార్, డైరెక్టర్లుగా పాలకొండ నర్సింగరావు, సిరిపురం కిరణ్ కుమార్, వేముల దేవిదాస్, మంత లక్ష్మణ్, పవర్ విజయ, కోరవ రాజ్ కుమార్, శంభుని గుడి ఆలయ కమిటీ చైర్మన్ గా, బింగి మధు, డైరెక్టర్లుగా, గాజుల కిషోర్, గాండ్ల సంతోష్ కుమార్, కమల్ కిషోర్ దయ్మా, మామిడి శేఖర్,





ఉప్పల రమేష్, గోపు రేఖ, అలాగే నాందేవ్ వాడలో కొలవైన శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గా బొత్కం గంగా కిషన్, డైరెక్టర్లుగా శ్రీ రాం రమేష్, గాదె ప్రవీణ్ కుమార్, బాణాల శివ లింగం, కోర్తే శాంతా బాయ్ లతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూనిజామాబాద్ నగరంలోని చారిత్రక ప్రముఖ మందిరాలైన జెండా బాలాజీ, శంభుని గుడి, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయాలు చాలా పురాతన మైనవి, మహిమలు గలవని అన్నారు. నాకు ఆలయల అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన అమ్మవారూ, స్వామివార్లు ఆలయ కమిటీ సభ్యులు కలిసి సమష్టిగా నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని అంటూ, మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని, స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని, ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనల మోహన్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ రాజి రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం సహాయ చెక్కులు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి 22 చెక్కులను దాదాపు రూ.13లక్షల లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది





అన్నారు, అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా, నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని తెలిపారు.

# మండలంలో ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహణ



అక్షరవిజేత,గాంధారి

మండల కేంద్రంలోని భవిత సెంటర్లో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో మొత్తం 8 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. డాక్టర్ సారిక ఫిజియోథెరపీ అందించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఫిజియోథెరపీ నిర్వహించాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్, పెంటయ్య, రిసోర్స్ టీచర్ సాయన్న మరియు మాజీ వార్డు మెంబెర్ సిందే నితిన్ పాటిల్ జాదవ్ సురేష్ రావు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం గాంధారి మండలం లో సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



అక్షరవిజేత,గాంధారి

గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో సుమారుగా 61వేయిల రూపాయల సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు భూమేష్, ఇందిరమ్మ మెంబర్ వెంకట్ రెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, చాకలి సాయిలు, సాగర్, చిన్నోళ్ళ రాజు మరియు తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి కమీషనర్ ను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్




అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం నియోజకవర్గంలోని పలు సమస్యలపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ రసూల్ పుర నారాయణ జోపిడి డబుల్ బెడ్ రూమ్ సముదాయానికి ప్రహరీ గోడ నిర్మాణం, మరియు మోండా(150) డివిజన్ డివిజన్లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం చేయాలని, క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కోరడంతో కమిషనర్ స్పందించి నారాయణ జోపిడి డబుల్ బెడ్ రూమ్ సముదాయానికి ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే చేపడతామని దానితోపాటు వచ్చేనెల 6వ తేదీన మోండా డివిజన్లో, ఎమ్మెల్యే తో కలసి పర్యటించి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

అక్షర విజేత

# ఇందూరు పంతం ... ఇందిరమ్మ రాజ్యం అంతం

- స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ హీరో, కాంగ్రెస్ జీరో
- గాల్లో కలిసిన కాంగ్రెస్ ఎన్నికల హామీలు
- నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం
- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ” ఇందూరు పంతం హింసాత్మక ఇందిరమ్మ రాజ్యం అంతం” అనే నినాదంతో పోరాడి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయాన్ని నమోదు చేస్తామని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రకటించారు. నిజామాబాద్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకల్ 'వార్' వన్ సైడ్, కాంగ్రెస్, బీజేపీల పతనం డిసైడ్ అని వ్యాఖ్యానించారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ హీరో, కాంగ్రెస్ జీరో అని ఆయన పేర్కొన్నారు.

**'కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్, బీఆర్ఎస్ క్లీన్ స్వీప్**

రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు పెల్లుబికుతున్నాయి. సరైన సమయంలో కాంగ్రెస్ కు కర్రు పోయాయని, 420 హామీల అమలు ఊసే లేదని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్రంలో, విత్తనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు ద్రోహం చేశారని, రేవంత్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, పల్లెల్లో పాలన పడకేసిందని, పారిశుధ్యం లోపించి గ్రామాల్లో చెత్తా చెదారం, పందులు,దోమలు విహారం చేస్తూ వ్యాధులు ప్రబలుతున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త తరలించే ట్రాక్టర్లు డీజిల్ లేక తుప్పు పడుతున్నాయని, ప్రకృతి వనాలు పచ్చదనం పోయి ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ కేసీఆర్ హయాంలో ఎట్లుండే. ఇప్పుడెట్లుంది అని ప్రశ్నించారు. ఈనగాచి నక్కలపాలు చేసినట్లయిందని, పాలిచ్చే బర్రెనమ్మి తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లయిందని ఆయన వ్యాఖ్యానించారు. రేవంత్ ది దిక్కూచి లేని దిక్కుమాలిన పాలన అని మండిపడ్డారు. అవినీతి, అణచివేత, కేసులు, అరెస్టులు, భూకబ్జాలు తప్ప. అణాపైసంత అభివృద్ధి ఉందా? అని ఆయన నిలదీశారు. కేసీఆర్ హయాంలో ‘ ప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషం’ వెల్లివిరియగా రేవంత్ హయాంలో ‘ ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం ఆవరించిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం మసకబారిందన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ పాతరేసిందని, కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరని ఆయన ఎద్దేవా చేశారు. పేదలకు రూ.4000 పెన్షన్ రావడంలేదని, ఆడబిడ్డలకు రూ.2500 ఇచ్చే మహాలక్ష్మి పథకం అమలు కావడం లేదని, అన్నదాతలకు రుణమాఫీ కాలేదని, రైతన్నలకు రూ.15,000 రైతుభరోసా ఎగ్గొట్టారని, మరణించిన రైతు కుటుంబాలకు రైతుబీమా రావడం లేదని, పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వడం లేదని, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వలేదని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా మారాయని, ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని తుంగలో తొక్కారని, జాబ్ క్యాలెండర్ గోడలకు వేలాడుతున్నదని,రూ.4,000 నిరుద్యోగ భృతి గంగలో కలిసిందని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ రాజ్యంలో బుల్డోజర్ మాత్రం ఇంటింటికి వచ్చి ప్రజల బతుకులను కూల్చివేస్తోందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణ ప్రజలకు స్వర్ణ యుగం కాగా, రేవంత్ పాలన రాతి యుగాన్ని తెచ్చిందని ఆయన చెప్పారు. హామీ ఇవ్వక పోయినా 13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11,000 కోట్లు ఖర్చుపెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసీఆర్ దన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, ఉచిత గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్టు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు, కంటి వెలుగు, అమ్మ ఒడి హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ఇలా అనేక పథకాలు చెప్పకపోయినా అమలు చేశామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, 24గంటల కరెంట్, ఇం టింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, మెరుగైన వైద్యం, సర్కారు విద్యా సంస్థలలో సౌకర్యాలు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు, పెన్షన్లు మళ్లీ కావాలంటే మళ్ళీ బీ ఆర్ఎస్ రావాలని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్ళుతామని, పదేళ్ల బీ ఆర్ఎస్ పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు విడమర్చి వివరిస్తామని ఆయన వెల్లడించారు. కాగా నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాల ఆగడాలే కనిపిస్తున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం కొనసాగు తోందన్నారు. నిజామాబాద్ జిల్లా నుంచే కాంగ్రెస్ పతనం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కంచుకోట అని, కాంగ్రెస్ పతనాన్ని ఇందూరు గడ్డ నుంచే శాసిస్తామని జీవన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేవరకూ నిద్రబోమన్నారు. ఒంటరిగానే పోటీ చేసి వంద సీట్లతో మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసి డ్యూటీకెక్కుతామన్నారు. ఏవో పనికిమాలిన పార్టీల్లో బీ ఆర్ఎస్ విలీనం అంటూ చెత్త ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. విలీనం కాదు కదా ఏ పార్టీతో పొత్తు కూడా పెట్టుకోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ అని, కాంగ్రెస్, బీజేపీలు ప్రేతాత్మలు అని, అవి తెలంగాణకు పట్టిన శనిగొట్టుపార్టీలని ఆయన ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒక పథకం ప్రకారం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కోసం తన ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధమన్నారు. త్వరలో జిల్లాంతా తిరిగి స్థానిక పోరుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తా ఇదిలా ఉండగా తాను త్వరలో జిల్లాంతా తిరిగి గులాబీ శ్రేణులను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేస్తానని జీవన్ రెడ్డి ప్రకటించారు. ఆపదకాలంలోనూ పార్టీ కోసం పోరాడుతున్న గులాబీ శ్రేణులకు పాదాభివందనం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం వద్దు కేసీఆర్ రాజ్యం ముద్దు అన్నది తెలంగాణ ప్రజల నినాదంగా ముందుకు పోతామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తోన్న మోసాలను ఎండగడుతామన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్ళుతాం, తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు,సారు కేసీఆర్ రావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు .నిజామాబాద్ జిల్లాతో బీఆర్ఎస్ ది పేగు బంధమని జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి తొలి అధికార పదవినందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదేనని గుర్తు చేశారు. సంతోష్ రెడ్డిని జిల్లాపరిషత్ ఛైర్మన్ ను చేసుకొని బీ ఆర్ఎస్ విజయానికి శ్రీకారం చుట్టిన చరిత్ర నిజామాబాద్ జిల్లాకు దక్కిందన్నారు. కేసీఆర్ ను మూడోసారి సీఎం చేయడంలోనూ నిజామాబాద్ జిల్లాదే ప్రధాన పాత్ర అని జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, మాస్త ప్రభాకర్, నక్కల భూమేష్, పూజ నరేంధర్, మెట్టు సంతోష్, రజనీష్, వెల్మల్ సురేష్, సుంకరి రవి, రంజిత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## “వన మహోత్సవంలో మొక్కలు నాటిన షబ్బీర్ అలీ





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాదు పట్టణంలోని మారుతీ నగర్ లో నిర్వహించిన “వన మహోత్సవం” కార్యక్రమంలోముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో ముస్తాబుచేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు. ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈసారి మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తహర్ బిన్ హందన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి,అటవీ శాఖ జిల్లా అధికారి నిఖిత, గ్రంథాలయ ఛైర్మన్ రాజి రెడ్డి, నూడా ఛైర్మన్ కేశ వేణు, అడిషనల్ కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమీషనర్ దిలీప్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష



అక్షర విజేత, మోర్తాడ్ : ఎవరు కూడా మద్యం తాగి వాహన నడపవద్దని మోర్తాడ్ ఎస్ఐ రాము హెచ్చరించారు. మండలంలోని రెండు గ్రామాలు చెందిన ఇరువురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడిందని ఆయన తెలిపారు. ఆర్మూర్ స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ నిన్నటి రోజు రాత్రి సమయంలో మద్యం తాగి న్యూసెన్స్ చేసిన మోర్తాడ్ గ్రామానికి చెందిన జగన్నాథం సాయిబాబాకు 7 రోజులు, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గోపీడి మురళికి 4 రోజుల జైలు శిక్ష వేశారని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా మద్యం తాగి న్యూసెన్స్ చేయకూడదని వాహనాలు నడపకూడదని మోర్తాడ్ ఎస్సై బి.రాము తెలిపారు.

## దెబ్బటి తారకు నివాళులర్పించిన సిర్పూర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్కు చెందిన మాజీ కౌన్సిలర్ దెబ్బటి తార పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్ సోమవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ కౌన్సిలర్ రూప, శ్రీనివాస్, మాజీ ఎంపిపి మనోహర్ గౌడ్, నీరటి సత్యనారాయణ, తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



అక్షర విజేత కామేపల్లి:ఃః-

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన పలిమెల రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని ఓదార్చి నేనున్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు, రేషన్ కార్డు తప్పనిసరిగా ఇప్పిస్తానని, ఇలాంటి పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదని, గ్రామంలో రానివాళ్లు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, అర్హులని భావిస్తే తప్పకుండా వారికి మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, గుండ్ల ఏసోబు, సూతగాని అబ్రహం, భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు పలిమెల రవి, పలిమెల వెంకయ్య, బాధవత్ నాగరాజు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్ కళ్యాణికి సన్మానం చేసిన రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్.



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ఇటీవల నూతనంగా ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రేగ కళ్యాణి ని సోమవారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్‌లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు కళ్యాణికి పుష్ప గుచ్ఛం అందజేయడం తో పాటు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం కళ్యాణి తో బాదం ప్రవీణ్ మార్కెట్ కి సంబందించిన అంశాలలపై చర్చించారు. తదనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేద సారంగం మార్కెట్ సెక్రటరీ సోనియా గార్లకు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట పిఎసిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి ,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సహోదర రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మరియు జిల్లాలోని రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో...



అక్షరవిజేత, దేవరకొండ

తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 1033/77 రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ పిలుపు మేరకు దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్ర ఆంజనేయులు అధ్యక్షతన ముఖ్యఅతిథి నల్గొండ జిల్లా కార్యదర్శి సలికినేని టైగర్ జీవ ఆధ్వర్యంలో డిండి గుండ్లపల్లి మండలం గోనబోయినపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ అనిల్ కుమార్ డిండి గుండ్లపల్లి మండలం అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులుగా ఉత్తర్వులు జారీ చేసి నియమాక పత్రం అందించారు ఈ సందర్భంగ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అంబేద్కర్ యువజన సంఘం డిండి గుండ్లపల్లి మండలం ఉపాధ్యక్షులుగా నియమించిన జిల్లా నియోజకవర్గ కమిటీకి ధన్యవాదాలు అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎర్ర యాదయ్య దున్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో ఒకే రోజు 3174 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం సంతోషకరం

### రేషన్ కార్డుల పంపిణీలో మహ్మద్ షబ్బీర్ అలీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాదు పట్టణంలో ఒకే రోజు 3174 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం సంతోషకరమైన అంశమని, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న కొత్తగా వివాహమైన జంటలు, ఇతర కుటుంబాలకు ఈ కార్యక్రమం ఊరటనిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. సోమవారం నిజామాబాదులోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల జారీని నిర్లక్ష్యం చేసినప్పటికీ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రక్రియను వేగవంతం చేసిందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక అడుగులు వేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జోడెడ్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలను పెంచడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఆహార భద్రతలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్"గా నిలుస్తోందని అన్నారు. రేషన్ కార్డు అంటే ఆహార భద్రత అని, రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలలో 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు అందించడంతో పాటు, ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం భారతదేశ చరిత్రలో ఒక రికార్డుగా





నిలిచిందని అన్నారు. బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నామని అన్నారు. గవర్నర్ ఆర్డీనేన్స్ కోసం ఇప్పటికే పంపించామని, 22శాతం రిజర్వేషన్ ను 42 శాతానికి పెంచడం జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా ఇల్లు లేని వారికి ఇంద్రమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3,500 మంజూరు చేశామని తెలిపారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా రాష్ట్రంలో 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 93 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందుబాటులో ఉందని చెప్పారు. రైతు భరోసా తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రైతు రుణమాఫీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ.21,000 కోట్లతో రెండు లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేశామని తెలిపారు. రేషన్ కార్డుల జారీలో పారదర్శకత కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పారదర్శకంగా, గ్రామసభలు ద్వారా అర్హులను గుర్తిస్తూ నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని షబ్బీర్ అలీ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది, ఈ దిశగా చేపట్టిన కార్యక్రమాలు దేశంలోనే ఒక మైలురాయిగా నిలుస్తాయని అన్నారు.

# ప్రజావాణికి 112 దరఖాస్తులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన రైతు దుంపల పెద్ద సాయన్న ఇటీవల అనారోగ్య కారణంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎలేటి మల్లికార్జున్ రెడ్డి సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి మనోధైర్యం తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సున్నం మోహన్, మండల కార్యదర్శి ఆల్గోట్ బలరాం, బీజేవైఎం మండల అధ్యక్షుడు కొత్తపల్లి గణేష్, బిజెపి సీనియర్ నాయకులు రెంజర్ల గంగాధర్, నూకల మల్లేష్ యాదవ్, కొత్తపల్లి లక్ష్మీనర్సయ్య, చింత ప్రవీణ్, కొత్తపల్లి అరుణ్ , లాచర్ల రాజేందర్, మండల కార్యవర్గ సభ్యులు శ్రీరాముల శ్రావణ్,కమ్మర్ పల్లి శక్తి కేంద్ర ఇంచార్జ్ లు పోల్కం నవీన్, చింత మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో మాక్ ఎన్నికలు విజయవంతం

### పోలింగ్ లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు

గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో మాక్ ఎన్నికలు నిర్వహించగా 338 ఓట్లు పోలవగా విజయం పొందిన హెడ్ బాయ్ జశ్వంత్ కు 89 ఓట్లు,హెడ్ గర్ల్ గా సింధూజకు 110 ఓట్ల తో గెలుపొందారని ఫలితాలు ఆర్ ఓ సాయి శివాని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరగబోతున్న వేళ విద్యార్థులకు ఎన్నికలపట్లఅవగాహనకోసంప్రజాస్వామ్యవిలువలుఅవగాహన,నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని గణపురం ఆదర్శ పాఠశాలలో హెడ్ బాయ్,హెడ్ గర్ల్ లను ఎన్నుకోవడం కోసం మాక్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది.హెడ్ గర్ల్ కి ఐదు మంది విద్యార్థినిలు రచన, నవ్య, సింధు, అపర్ణ, హారిక హెడ్ బాయ్ గా ఐదు



మంది విద్యార్థులు సిద్ధార్థ ,విగ్నేష్, జశ్వంత్, సంజయ్, వంశీ క్రిష్ణ లు పోటీ చేసారు.ఈఎన్నికలనిర్వహణబాధ్యతలు విద్యార్థులే తీసుకున్నారు.రిటర్నింగ్ ఆఫీసర్ గా సాయి శివాని ఇతర ఎన్నికల నిర్వహణ అధికారులుగా జాహ్నవి శ్రీవిద్య, కీర్తన, బాలక్రిష్ణ,రెహాన్, పోలీసులుగా సింధు, సాయి తేజ బాధ్యతలు




చేపట్టారు.ఎన్నికలు శాంతియుతంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలింగ్ నిర్వహించామని రిటర్నింగ్ ఆఫీసర్ సాయి శివాని వెల్లడించారు.పాఠశాల దశలోవిద్యార్థుల్లోపౌరసత్వ,నాయకత్వపుశిక్షణ అందించే%శీ%దుకే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రిన్సిపాల్ ఇమ్మడిశెట్టి తిరుపతి తెలిపారు.



# వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు

అక్షర విజేత గరిడేపల్లి

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన గ్రౌండ్‌లో ఆగస్టు 3వ తేదీన నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు,మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ కోరారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘ సమావేశం నిర్వహించారు.రణభేరికి సంబంధించిన పోస్టర్‌ను ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం,హక్కుల సాధన కోసం రణభేరి నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని మండలాల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.జనాభా ప్రాతిపదికన వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి



గరినే శ్రీధర్, అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న,జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి పురుషోత్తం,తాటికొండ లక్ష్మణ్,పైడిమర్రి నరసింహారావు, గెల్లి సతీష్,వీరమల్ల రమేష్,శ్రీరంగం ప్రసాద్,రత్నాకర్,బూరుగు శంకర్, పబ్బతి సురేష్,ఓరుగంటి వీరస్వామి ఈగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా సిఎస్సి వీ.ఎల్.ఈ డిజిటల్ సేవ సొసైటీ ఏకగ్రీవ ఎన్నిక..

### -జిల్లా అధ్యక్షులుగా బింగి క్రాంతి కుమార్...



అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

రాజన్న సిరిసిల్ల జిల్లా సిఎస్సి వీ.ఎల్.ఈ డిజిటల్ సేవ నూతన సొసైటీ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిఎస్సి వీ.ఎల్.ఈ జిల్లా అధ్యక్షులుగా బింగి క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులుగా కూరెల్లి కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా బండారి సృజన్, జాయింట్ సెక్రటరీగా విష్ణు, ట్రెజరర్ గా కట్కూరి పరమేష్, ఎక్సిక్యూటివ్ మెంబర్స్ గా చిలుక దామోదర్, బొట్లేవార్ శ్రీనివాస్, అంబటి సాయి కృష్ణ, ఎడబోయిన అనిల్, ఎలగందుల హరీష్, ఆదిత్య రెడ్డి, కే. మహేష్, వడ్లకొండ రమేష్, తాళ్లపెల్లి గిఫ్ట్ కుమార్, బానోతు నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సిఎస్సి వీ.ఎల్.ఈ ల సమస్యల కోసం కలసికట్టుగా పోరాడుతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు మీ సేవలతో పాటుగా రాష్ట్ర సర్వీస్ లను కూడా కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సిఎస్సి వీ.ఎల్.ఈ లు పాల్గొన్నారు.

అక్షర విజేత

# ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

అక్షర విజేత ఎర్రుపాలెం:
ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఆ దిశగా అడుగులు వేస్తూ ప్రతి పేదవాడి కల నెరవేర్చే సంకల్ప తో ఇంద్రమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయటం మూలంగా ఆ పక్రియలో భాగంగా భూమి పూజ కార్యక్రమాలు విరివిగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మండల కేంద్రమైన ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ (రామచంద్రపురం)లో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ లబ్ధిదారుడు దేవరకొండ భూషణం ఇంటి నిర్మాణానికి ఘనంగా భూమి పూజ చేశారు. అనంతరం బండారు మాట్లాడుతూ తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషి వల్ల ఇదంతా జరుగుతుందని ఇంకా అనేక సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉందనితెలిపారు.లబ్ధిదారులు నిర్మాణాలు నాణ్యతతో దృఢంగా ఉండేవిధంగా నిర్మించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు, మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు కంచర్ల వెంకట నరసయ్య,షేక్ ఇస్మాయిల్ , సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,యూత్



కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ,ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, గుర్రాల పుల్లారెడ్డి,మొగిలి అప్పారావు,మాజీ సర్పంచి సగ్గుర్తి వెంకటనారాయణ, దేవరకొండ రవి, చిరంజీవి, స్వాతి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య స్కూల్‌లో అధికార ప్రదానోత్సవం - విద్యార్థుల్లో నాయకత్వానికి ప్రేరణ

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
కారా?నా ప్రాంతంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్‌లో అధికార ప్రదానోత్సవం కార్యక్రమం సోమవారం అత్యంత ఉత్సాహంగా, విద్యార్థుల ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థి నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు ప్రతిభావంతమైన విద్యార్థులను ఎంపిక చేసి, వారికి బాధ్యతలను అప్పగించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్-1, నార్త్ జోన్ ఏసీపీ జి. శంకర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై, ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జిలు అందజేశారు. ఈ సందర్భంగా






ఏసీపీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను పెట్టుకుని, క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలి. స్వామి వివేకానంద్ వంటి మహానుభావుల జీవితం నుంచీ మార్గదర్శనం తీసుకుంటూ, నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రిముల్‌ఘెరి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. మధు బాబు , ప్రిన్సిపాల్ డి. రాధిక, డీన్ కె. కృష్ణం రాజు, ప్రైమరీ ఇన్‌చార్జ్ హిమబిందు సింగ్, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ రాజ్ని సరినా పాల్గొన్నారు.

# మా ఆస్పత్రిని బాగు చేయండి మహాప్రభో

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల లభ్యత లేకపోవడం, అత్యవసర సేవలు అందుబాటులో లేకపోవడం గురించి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజేపీ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల అత్యవసర వైద్య సేవలు లభించకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితులలో సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే అవకాశం లేకపోవడం వల్ల పేద ప్రజలకు ఇది మరింత భారంగా మారుతోంది. ముఖ్యంగా గర్భిణీ మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కాబట్టి తక్షణమే ఆసుపత్రిలో అవసరమైన వైద్యుల నియామకం చేయించి, 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకొని, పాముకాటు, ఇతర అత్యవసర సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి కి చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు అత్యవసర వైద్య




సేవలు గురించి ఈ ఆసుపత్రికి వస్తూ ఉంటారు. గతంలో కూడా వైద్య విధాన పరిషత్ లో అనేకసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు చేపట్టక పోవడం బాధాకరం అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని యెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జర్రీ గల అశోక్, జంగే శ్రీనివాస్ యాదవ్, చెరుకూరి సురేష్, నౌసు దాసు, బీరప్ప, కంబెల్లపల్లి శశిధర్ రెడ్డి, బస్వాపురం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# హాస కొత్తూర్ పాఠశాల కు డెస్క్ బెంచ్ ల వితరణ

అక్షర విజేత, మోర్తాడ్ : కమ్మరి పల్లి మండలం హాస కొత్తూరు ఉన్నత పాఠశాలకు బాల్కొండ మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సేవా కార్యక్రమాలు చేసే ఏనుగు దయానంద రెడ్డి డెస్క్ బెంచ్ లను అందజేశారు. పాఠశాలల సమగ్ర అభివృద్ధికి మొదటినుండి పూర్తిస్థాయిలో చేయూతనందిస్తున్న ఏనుగు దయానంద రెడ్డి మరోమారు తన దయార్ధ హృదయాన్ని చాటుకున్నారు.హాస కొత్తూరు ఉన్నత పాఠశాలకు నాణ్యవంతమైన 20 డెస్క్ బెంచ్ లను అందజేయడంతో సోమవారం వాటిని అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్ తెలిపారు. గతంలోనూ పాఠశాలకు సంబంధించి క్రీడాకారులకు యూనిఫామ్ లు క్రీడా సామాగ్రిని అందజేశారని, తాజాగా డెస్క్ బెంచ్ లతోపాటు సైన్స్ ల్యాబ్ మెటీరియల్ కూడా అందజేస్తున్నారని ఆయన తెలిపారు. పాఠశాల అవసరాలను తెలిపిన వెంటనే వాటిని పరిష్కరిస్తున్న దయానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దయానంద రెడ్డికి పీడీ రాజ్ కుమార్ ద్వారా సమస్యలు తెలిపి డెస్క్ బెంచ్ లను మంజూరుకు కృషి చేసిన పాఠశాల



పిడి మాధురి ని పాఠశాల సిబ్బంది గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ధర్పల్లి సతీష్ కుమార్, సభ్యులు కిషన్ గౌడ్, గడ్డం వినోద్, డిష్ రాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణు



అక్షర విజేత ఖమ్మం టౌన్:-
19వ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి 50 మందికి పట్టాలు శాంక్షన్ అవ్వడం జరిగినది. శాంక్షన్ అయిన 50 పట్టాలలో ఈరోజు 40 మందికి 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ , కొమ్మిని అనురాధ వార్డ్ ఆఫీసర్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో 19వ డివిజన్లో భారీగా ఇందిరమ్మ పట్టాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాషా, భాస్కర్, నర్సిరెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కోలిని నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలి రావడం జరిగింది.




# గోదాములలో ఎరువుల నిల్వలు తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి



అక్షర విజేత, ఏర్గట్ల : మండలంలోని ఎరువుల నిల్వలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, విక్రేతలకు పలు సూచనలు చేయడం జరిగింది. స్టాక్ వివరాలు ఎప్పటిదప్పుడు బోర్డు పైన ఉంచాలని, ఆధార్ ఆధారంగానే ఎరువుల అమ్మకాలు చేపట్టాలని, నిర్ధేశించిన ధరలకే ఎరువులు అమ్మాలని అన్నారు. అలాగే మండలానికి ఎరువుల సరఫరా క్రమంగా జరుగుతుందని రైతులు తమ ప్రస్తుత అవసరాలకి తగినంత తీసుకెళ్లి వాడుకోవాలని, మోతాదుకుమించి యూరియా వాడవద్దని అయన తెలిపారు.

# మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్స్



అక్షర విజేత గరిడేపల్లి
గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి,ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్స్ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా జె.ప్రసన్న కుమారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతి బాలురకు హాస్టల్ వసతి,ఇంటర్మీడియట్ విద్యార్థులకు డేస్కాలర్ సీట్లు ఉన్నాయని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆకస్మిక తనిఖీ

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

అక్షర విజేత,గణపురం:
గణపురం మండలంలో భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ పి.అశోక్ కుమార్ గణపురం మండలంలో రైతులకు యూరియా లభ్యత పంపిణీని తనిఖీ చేశారు.వారితో పాటు జిల్లా వ్యవసాయఅధికారిబాబు రావు,జిల్లా సహకార అధికారి ఎం వాల్య నాయక్,మండల వ్యవసాయ అధికారి డి ఐలయ్య, పిఏసిఎస్ గణపురం సీఈఓ పుట్ట సురేష్ ఉన్నారు.గోదాముల తనిఖీలో యూరియా నిల్వలు రైతులకు సరిపడ ఉన్నాయని అధికారులు





తెలిపారు.ఇప్పటి వరకు 405 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నాయని పంపిణీ పి ఓ ఎస్ యంత్రం, ఆధార్ ధృవీకరణతో పారదర్శకంగాజరుగుతుందనిరైతులు ఆందోళన చెందకుండా, యూరియాపొందాలనిఅధికారులు సూచించారు.పంట సీజన్ కోసం సరైన సమయంలో ఎరువులు అందించేందుకు యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు బాబురావు, మూల సదయ్య, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

అక్షర విజేత ఖమ్మం:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పట్టాల పంపిణీ కార్యక్రమం ఖమ్మం నగరంలో అన్ని డివిజన్ల లో ముమ్మరంగా జరుగుతున్నది.

అందులో భాగంగా యువ నాయకుడు భవిష్యత్తు ఆశాజ్యోతి అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ చేతుల





మీదుగా స్థానిక 42వ డివిజన్ లో పేదవాళ్లు ఇండ్లు కట్టుకొనుటకు ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం తాలూకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కల నిజం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని దాని కొరకు ఖమ్మం నియోజవర్గంలో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని అన్నారు.

# పాఠశాల పరిసరాల పరిశుభ్రత బాధ్యత ఉపాధ్యాయులదే

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మంచి చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుంది
- పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలి
- విద్యార్థుల విద్య అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- సింగరేణ మండలం కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అక్షర విజేత ఖమ్మం:
చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు బాధ్యతతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, గ్రౌండ్, స్టోర్ రూమ్స్, సైన్స్ ల్యాబ్ పరిశీలించి, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోదన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి, 8వ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయులు ఇంగ్లీష్ బోధిస్తున్న



తీరును పరిశీలించారు. ముందుగా పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని అందించారా, విద్య బోధన ఎలా ఉంది, రోజు మంచి మధ్యాహ్న భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్గీషు పాఠం చదివించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందించామని తెలిపారు. విద్యార్థులు తప్పకుండా రోజు యూనిఫామ్ ధరించాలని అన్నారు.పాఠశాలలో చెత్తచెదారం లేకుండా, మన ఇంటిలాగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని అన్నారు. స్కూల్ లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలని, విద్యార్థుల విద్య పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కలెక్టర్, పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం వంటను, డైనింగ్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీసారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి మండల తహాసీల్దారు రవేశ్, యంపిడివో రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంప్రసాద్, టీచర్లు తదితరులు ఉన్నారు.

# వర్షాల వల్ల ఆగిన పనులపై కొంటాం దీపిక సమీక్ష

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
గత ఐదు రోజులుగా హైదరాబాదులో కురుస్తున్న నిరంతర వర్షాల వల్ల నిలిచిపోయిన పనులను పరిశీలించేందుకు, సోమవారం గురుద్వారా రెజిమెంటల్ బజార్ వద్ద జరుగుతున్న సీవరేజ్ మరియు స్ట్రాం వాటర్ డ్రైన్ పనుల వద్దకు బీజేపీ నాయకురాలు శ్రీమతి కొంటాం దీపిక గారు ప్రత్యేకంగా చేరుకున్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్ తో కలిసి, స్థానికులతో అక్కడి సమస్యలపై చర్చించారు. వర్షాలకు కారణమైన జల నిల్వ, డ్రైనేజీ



అవాంతరాలు, వరద ప్రవాహ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొంటాం దీపిక మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వెల్లడిస్తున్నాయి. డ్రైనేజీ, స్ట్రాం వాటర్ పథకాల పనులు వేగంగా పూర్తి చేయాలనే దిశగా పట్టుబట్టానని అన్నారు. ప్రజల నెమ్మదైన జీవన విధానానికి అంతరాయం కలగకుండా చూడటం మా బాధ్యత అని తెలిపారు . ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, నివాసితులు పాల్గొన్నారు.

# అతిథి ఉపాధ్యాయురాలు కోసం దరఖాస్తు చేసుకోవాలి

అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల కాలేజీలో ఎంపిహెచ్ డబ్ల్యూ సబ్జెక్టును బోధించుటకు మహిళా ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు బిఎస్ నర్సింగ్ అర్హత గల వారు ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని, కేజీబీవీ ఇంటర్ కాలేజీలో ఎంపి హెచ్ డబ్ల్యూ కోర్సు కు సంబంధించిన అతిథి ఉపాధ్యాయురాలు అన్ని సర్టిఫికెట్లు తీసుకొని కాలేజీకి రావాలని సూచించారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే మా లక్ష్యం

- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- రామచంద్రపురం ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం..
- కమ్యూనిటీ భవన నిర్మాణానికి 45 లక్షల రూపాయల సొంత నిధులు కేటాయించిన ఎమ్మెల్యే జిఎంఆర్



అక్షర విజేత పటాన్చెరువు (రామచంద్రపురం)
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని సబ్బండ వర్గాల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఒక కోటి 30 లక్షల రూపాయలు నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన నిధులతో పాటు 45 లక్షల రూపాయల సొంత నిధులను హాల్ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే సమానత్వం సిద్ధిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులందరికీ ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సహకారంతోపాటు నియోజకవర్గంలోని వివిధ




పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పుష్పా నగేష్, పరమేష్ యాదవ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ తొలి సోమవారం పూజలు

## స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

అక్షర విజేత, గణపురం:
గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణకేశ్వరాలయం కోటగిళ్ళలో భవాని అమ్మవారికి తాంబూలాలు సమర్పించిన మహిళలుశ్రావణ మాస మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల





పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు తాంబూలాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

# పెద్దమ్మ దేవాలయ కూల్చివేతపై తీవ్ర నిరసన

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:
బంజారాహిల్స్‌లో వెలసిన 80 ఏళ్ల పురాతన పెద్దమ్మ దేవాలయాన్ని నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి సమయంలో కూల్చివేయడంపై తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక భక్తులు, హిందూ సంఘాలు దేవాలయం వద్ద చేరి అత్యంత ఆవేదనతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు, 150వ డివిజన్ కార్పొరేటర్ కొంటాం దీపిక పాల్గొని మాట్లాడుతూ ఇది హిందూ సమాజాన్ని తీవ్రంగా గాయపరిచే చర్యని చెప్పారు. దేవాలయంపై ప్రభుత్వమే





కన్నేసి ఉండడం దారుణమని అన్నారు. ఇది హిందూ వ్యతిరేక వైఖరిని ప్రతిబింబిస్తుంది. 80 ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయాన్ని నోటీసులు ఇవ్వకుండా కూల్చడం ప్రజాస్వామ్యానికి మచ్చతలుపు. ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ గత వారం అమ్మవారికి ఘనంగా బోనాలు జరిపాం. అలాంటి పవిత్రమైన స్థలాన్ని ఇలా నాశనం చేయడం మాకు తట్టుకోలేని బాధ. హిందూ ఓటర్లు తమ ఓటు విలువపై ఇప్పుడు ఆత్మ పరిశీలన చేయాలని పేర్కొన్నారు.

# శ్రీ పట్టాభి సీతరామచంద్ర స్వామి ఆలయంలోశ్రావణమాసంలో ప్రత్యేక పూజలు

## రామాలయ అభివృద్ధికి నగదు అందజేత

అక్షర విజేత, గణపురం:
గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారికి శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయ అభివృద్ధికి గణపురం మండల కేంద్రానికి చెందిన కట్టుకూరి రాధిక శ్రీనివాస్ దంపతుల కుమార్తె కటుకూరి అశ్విని జ్ఞాపకార్థంఆలయ అభివృద్ధికొరకు10.116రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూల శ్రీనివాస్ గౌడ్, బటిక స్వామి, దయ్యాలభద్రయ్య, పాండవుల భద్రయ్య ,మాదాసు అర్జున్, బూర రాజగోపాల్, మాదాసు మొగిలి, ఉయ్యాల బిక్షపతి, గోరంట్ల రాజయ్య పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలన
- విరూపాక శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సాధ్యమని నిరుపేదలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముందు వరుసలో ఉందని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రతీ కార్యకర్త పనిచేసి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు చేసి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ఇలాంటి ప్రచారాలకు పాల్పడుతున్నారని మరొకసారి మా నాయకుడు అయినటువంటి నర్సారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, మాజీ ఎంపీటీసీ రవీందర్, బొప్పాయి పల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# 40 సం"ల పైగా ఉన్న బస్టాండ్ లోనే బస్సులు ఆపాలి

అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల కేంద్రంలో 40 సం"ల పైగా ఉన్న బస్టాండ్ సమీపంలోనే బస్సులు ఆపాలని వనపర్తి డిపో మేనేజర్ కు ఏఐవైఎఫ్ యువజన సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్,చందు,ఎత్తం విష్ణు,పల్లవి,రాజేష్,అశోక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి బస్టాండ్ లో బస్సులు ఆపుతూ ఇప్పుడు ఆపకుండా రోడ్డు విస్తరణలో వాటర్ ట్యాంక్ తొలగించి అందులో రేకుల షెడ్డు వేసి ఇక్కడే బస్సులు ఆపాలి అంటూ బస్టాండ్ గా మరికొందరు ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. 40 సంవత్సరాల నుండి ఆగుతున్నటువంటి బస్సులు ఆగకుండా ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు. గతంలో ఎక్కడ ఆపుతూ వచ్చారో అక్కడే బస్సులను ఆపే విధంగా చూడాలని వనపర్తి డిపో మేనేజర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు.



# కొత్రేపల్లిలో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి చొరవ, స్పీకర్ సహకారం మరువలేనిది
- 5వ వార్డు ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు తప్పక వస్తుందని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డ్ (కొత్రేపల్లి) ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి అన్నారు. సోమవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని కొత్రేపల్లి వార్డు నెంబర్ 5లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో భాగంగా కుర్వ అనూష భర్త తిరుమలయ్య ఇల్లు బేస్మెంట్ నిర్మాణ పనులతో పాటు మిగతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జోరుగా కొనసాగుతున్నాయని, 5వ వార్డ్ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి అన్నారు. కొత్రేపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, జహంగీర్, జ్యోతి, అరుణలతో కలిసి ప్రతిరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కొత్రేపల్లిలో 30 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 18 మందికి ప్రొసీడింగ్ పత్రాలను అందించామని, 12 మంది ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నిర్మాణం కోసం ముగ్గులు వేశామని అన్నారు. 8 ఇండ్లు బేస్మెంట్ లెవల్ కు వచ్చాయని మిగతావి త్వరలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పనులు ముమ్మరంగా సాగే విధంగా చూస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి చొరవ మరువలేనిదని, వికారాబాద్ ఎమ్మెల్యే స్పీకర్ సహకారంతో గ్రామంలో మిగిలిన వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇప్పిస్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో 10సంవత్సరాలలో ఏ ఒక్క పేద వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని, అధికారంలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే ఐదవ వార్డు కొత్రేపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జోరుగా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్న దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అండదండలతో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి చొరవతో కొత్రేపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి 31న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



అక్షర విజేత, మోర్తాడ్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని, పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని, 12 గంటలుపని వ్యతిరేకించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, జూలై 31న ఆర్మూర్ లొ ఏ ఎల్ ఓ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని టి యు సి ఐ సతేమ్మ సహాయ కార్యదర్శి,జిల్లా నాయకులు కిషన్ పిలుపునిచ్చారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం మాస్ లైన్ జిల్లా నాయకులు కిషన్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులుశ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈ ఎస్ ఐ పి ఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ మోర్తాడ్ ఏరియా నాయకులు అమర్లపూడి అప్పారావు రాజేష్ నరసింహ దశరథ్ భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోల్లో శ్రావణమాసపు పూజలు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పవిత్ర శ్రావణ మొదటి సోమవారం పురస్కరించుకొని దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీకొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో భక్తులు శ్రావణమాసపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని కోనేటిలో భక్తులు పుణ్యస్నానాలా చరించి స్వయంభులింగంగా వెలసిన శివలింగానికి జలాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో వేకువ జామున నుంచే వేదబ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ఆకులపూజల, అన్నపూజలు నిర్వహించారు. స్వామి వారికి నైవేద్యాలు సమర్పించి హారతులిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయకమిటీ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయగా భక్తులకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు..

# అహ్మదీపూర్ గ్రామంలో ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

అక్షర విజేత గజ్వేల్ :
అహ్మదీపూర్ గ్రామంలో భక్తులందరి సహకారంతో నిర్మించిన పూర్వ కాలం నుండి ఎంతో ప్రసిద్ధి చెందిన మహిమాన్వితమైన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు బెజగమ శ్రీ విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో సోమవారం ఎంతో వైభవంగా జరిగాయి. సాయి భార్గవ శర్మ నిర్వహణలో మొదటగా గణపతి పూజ ఆంజనేయ స్వామి వారికి పంచామృతలతో అభిషేకం,చేయడం జరిగింది. తదుపరి హెూమ గుండా కార్యక్రమం నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమాలు దిగ్విజయంగా ముగిసిన తర్వాత భక్తులందరికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందచేయడం జరిగింది.





అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఆంజనేయ స్వామి దేవయలమునకు గతంలో తొగుట పీఠాధిపతి మాధవనంద స్వామిజీ చేతులమీదుగా ఈ గుడి నిర్మాణం చేపట్టినా విషయాన్ని గుర్తు చేశారు. ఎంతో ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ పూజ కార్యక్రమలు నిర్వహించడం జరిగిందిఅని అన్నారు. ఇట్టి కార్యక్రమల నిర్వహణకు గాను సహకారాన్ని అందించిన భక్తులకు కృపకటాక్ష్యాలు లభించాలని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో విరాజిల్లేలా చూడాలని శ్రీ వీరంజనేయా స్వామి వారిని వేడుకుంటూ అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్,చాడ శ్రీనివాస్ రెడ్డి, ఊడేం కృష్ణ రెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, మల్లేశం గౌడ్, కుమార్ గౌడ్, కొండల్ రెడ్డి,స్వామి,తోట చంద్రశేఖర్, తోట సంతోష్, శ్రీనివాస్ చారి, భక్త బృందం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం

అక్షర విజేత, ఏర్గట్ల : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడ%శీ% జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో భాగంగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యు పాజిటిన్ కేసు నమోదు కావడం జరిగింది. స్థానిక ఏ. ఎన్.ఎం లు, ఆశ కార్యకర్తలు ఇంటింటి తిరిగి రక్తనమునాలు సేకరించడం జరిగింది, జ్వరం, జలుబు, దగ్గు ఉన్న వారికి మందులు పంపిణి చేయడం జరిగింది, అలాగే వరినరాలు వరిశుభ్రంగా ఉంచుకోవడం,దోమ తెరలు వాడడం, దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రక్షిత రెడ్డి సూచించారు. ఈ



ఆరోగ్యశినిరంలో స్థానిక ఏ .ఎన్ .మ్ లు కత్తికల్పన, చాట్ల పండరి, స్వప్న, మోహనీ హెల్త్ అసిస్టెంట్ గుండ మోహన్, ఇందిర, సూపర్ వైజర్ విజయ, మరియు ఎంపీవో శివ చరణ్, కారదర్శి జాకీర్ హుస్సేన్ మరియు ఆశా కారకర్తలు పాల్గొన్నారు. ఉచిత ఆరోగ్య శిచిరంలో 76 మంది రోగులు వినియోగించుకున్నారు.

# దేవాలయు ఆవరణలో వంట గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

అక్షర విజేత పటాన్చెరువు
పటాన్చెరు డివిజన్ పరిధిలోని మహదేవుని ఆలయంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన వంటగదిని సోమవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, కంకర శ్రీను, వెంకటేష్, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బేటీ బచావో బేటీ పడావో అవగాహనా కార్యక్రమం

అక్షర విజేత గరిడేపల్లి
గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల నందు ఎస్ఓ శైలజ అధ్యక్షతన మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం పై అవగాహనా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో పథకం ఇది బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం 2015





లో ఏర్పాటు చేసిన పథకం అని అన్నారు అదేవిదంగా సోషల్ మీడియా పట్ల అవగాహన కల్పించడం జరిగింది. బాలికల కు చదువు యొక్క విశిష్టత, జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని అన్నారు, గురువులను తల్లితండ్రులను గౌరవించాలని, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ గురించి వివరంగా తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్ ఏంటిఏస్ భవ్యశ్రీ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతుపనులను త్వరితగతిన పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు.సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లో ఉన్న వార్డ్స్ ను,వాష్ రూమ్ లు అన్నింటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి అవసరమైన విభాగాలను అన్నింటిని ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రిని తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. ఆసుపత్రి బిల్డింగ్



కు వేస్తున్న పెయింటింగ్ ను పూర్తి చేసి ఆసుపత్రిలో మైనర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిఆర్ఇఇ ఉమేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

# బాలికల గురుకులాన్ని సందర్శించిన మండల విద్యాధికారి

అక్షర విజేత,చొప్పదండి ,
చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను మండల విద్యాధికారి పి మోహన్ శుక్రవారం సందర్శించారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఉదయం బాలికల గురుకులాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించారు కూరగాయలను పరిశీలించారు తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు గురుకులంలో అందిస్తున్న భోజన వసతులను రుచికరమైన వంటలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ భోజన వసతులు బాగున్నాయని తెలిపారు ఈ సందర్భంగా మనం మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని సూచించారు ప్రతి విద్యార్థి విద్యపై శ్రద్ధ వహించాలని కోరారు సిక్ రూమును సందర్శించి వారితో మాట్లాడారు



మెడిసిన్ అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు విద్యార్థుల సమాధానంతో తృప్తి చెందారు గురుకుల నిర్వాణపై సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి పలువురు సిబ్బంది పాల్గొన్నారు

# పర్యాటక హబ్ గా ఉమ్మడి ఖమ్మం జిల్లా

- **టెంపుల్ టూరిజానికి సర్కార్ కసరత్తు**
- **టెంపుల్ టూరిజంకు కేరాఫ్ గా భద్రాద్రి**
- **పటిష్ట ప్రణాళికలతో అభివృద్ధికి చర్యలు**
- **500 ఎకరాల విస్తీర్ణంలో ఏకో టూరిజం**
- **సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల, జూపల్లి**



అక్షర విజేత ఖమ్మం:౹–
తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచించాలని, రాష్ట్రానికి పర్యాటకంలో తలమానికంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి.వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని,ఏకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రులు ఆదేశించారు. నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్ ప్రాంతాలలో విస్తృత అభివృద్ధికి ప్రణాళికలు రచించాలన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా అన్ని హంగులతో భక్తి భావం ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహెూటల్, తల్లాడ మండలంలో కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కును నూతన హంగులతో పచ్చదనం, ఆధునిక వసతులు కల్పించాలని సూచించారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే నగరానికి మణిహారంగా నిలవాలన్నారు. ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హెూటల్‌లను త్వరితగతిన నిర్మించేందుకు



ప్రతిపాదనలను మరియు నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. తెలంగాణ పర్యాటక రంగానికి భద్రాద్రి రామలయం తలమానికంగా నిలిచేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో టూరిజం అభివృద్ధి కోసం తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటించేలోగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్ అటవీ ప్రాంతంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం పట్టణంలో హరిత హెూటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగూడెంలో ఉన్న హరితహెూటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు,జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎండీ, టూరిజంను మంత్రులు ఆదేశించారు.

# హెపటైటిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం




అక్షర విజేత గరిడేపల్లి
గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెపటైటిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి. నరేష్ మాట్లాడుతూ హెపటైటిస్ వ్యాధిని కాలేయ వాపు వ్యాధి అని కూడా అంటారన్నారు. ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి కలుషిత నీరు కలుషిత ఆహారం వలన వస్తుందన్నారు మరియు కొన్ని రకాల వైరస్ ల వలన కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుందని అన్నారు. సాధారణంగా హెపటైటిస్ ఏ,బి మరియు సి వంటి వైరల్ హెపటైటిస్ ల గురించి మనం వింటుంటాం. ఇవి మన కాలేయానికి నష్టం కలిగించి దీర్ఘకాలికంగా వ్యాధులకు దారి తీస్తాయన్నారు. జ్వరం, వికారం, వాంతులు, మూత్రం పసుపు రంగులోకి మారటం, పొత్తికడుపునొప్పి లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే హాస్పిటల్ కు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. హెపటైటిస్ వ్యాధికి సంబంధించి పుట్టిన వెంటనే చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు చిన్న పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. మరియు ప్రతి ఒక్కరు నీటిని వేడి చేసి చల్లార్చి తీసుకోవాలన్నారు. మరియు ఆహారం విషయంలో కూడా శుభ్రత పాటించాలన్నారు. బయట లభించే ఆహార పదార్థాలను తీసుకోకపోవడం మంచిదన్నారు. ఇంట్లోనే వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు చేతుల శుభ్రత పాటించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.ఎన్ శారద ,సూపర్వైజర్స్ అంజయ్య గౌడ్ ,వెంకటరమణ ఎం ఎల్ హెచ్ పి లు అశోక్ ,సాయి కుమార్ ఎల్టి ఉపేందర్ స్టాఫ్ నర్స్ యశోద, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఏ. ఎన్. ఎం లు సరస్వతి ,కవిత, విజయ ,రాజకుమారీ, అంజలి, అరుణ,సైదమ్మ గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఏసిపి నర్సింలు



అక్షర విజేత గజ్వేల్:
గజ్వేల్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన దొంగలించబడిన 28ఫోన్లను సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో రికవరీ చేసి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గజ్వేల్ ఒక ఫంక్షన్ హాల్లో సోమవారం రోజు గజ్వేల్ ఏసిపి నర్సింలు సంబంధిత బాధితులకు28 ఫోన్ల విలువ 3, 30,000 అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నర్సింలు మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి.అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.సెల్ ఫోన్ పోయిందా అయితే టెన్షన్ పడకండి వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా ఎక్కడైనా పోగొట్టు కున్నా ఎవరైనా దొంగిలించినా ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.సెల్ ఫోన్లు త్వరగా రికవరీ చేసిన పోలీస్ సిబ్బందినిఅభినందించారు.పడిపోయిన దొంగలించబడిన ఫోన్లు దొరికిన సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి గజ్వేల్ డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, డివిజన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రజలందరూ భాగ్యస్వామ్యం కావాలి

### పేట ఇంచార్జ్ ఎంపీడీవో షాకీర్ఆలి



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట మండల నర్సరీ తో పాటు బూరుగుపల్లి నర్సరీని ఇంఛార్జి ఎంపీడీఓ షాకీర్అలీ సోమవారం పరిశీలించారు. వనమహొత్సవంలో భాగంగా ఆయా గ్రామాలలో నాటే మొక్కలను పరిశీలించి, గుర్తించిన స్థలాల్లో మొక్కలు నాటాలని, ప్రతీ ఇంటికి మొక్కలను పంపిణీ చేయాలని గ్రామకార్యదర్శులకు, ఈజిఎస్ సిబ్బందికి సూచించారు. అనంతరం మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సంతోష్ కుమార్. గ్రామకార్యదర్శులు పాషా, వెంకటరాములు, ఈసీ నవాజుద్దిన్, టిఎలు మోహన్, తదితరులున్నారు.

# కస్తూర్బా బాలికల పాఠశాలలో తనిఖీ చేసిన ఎంపీడీఓ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్నగర్ మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఎంపీడీఓ కోట ప్రసాద్ సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం, హిందీ, సాంఘిక శాస్త్రం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యం, ఆర్ఓ ప్లాంట్ పనితీరు పరిశీలించి, సోలార్ హీటర్ మరమ్మతులకు నివేదిక పంపనున్నట్టు ఎస్ ఓ పవిత్ర తెలిపారు. ఎంపీఓ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మీ కష్టార్జితం ఎక్కడికి పోదు... మీ శ్రమకు తగిన ఫలితం ఉంటుంది

- డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏసిటీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమిస్తాం
- గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, ఉత్తమ ఫలితాలకు ప్రమిదలు మీరు
- నేడు వెలవెల బోతున్న గురుకుల విద్యాలయాలు
- సగానికి సగం పడిపోయిన విద్యార్థుల సంఖ్య
- కమీషన్ల కోసమే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ
- పేద విద్యార్థుల భవిష్యత్ తో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.



అక్షర విజేత ఖమ్మం:
గురుకుల విద్యాలయాల్లో ఏసీటీ (అసిస్టెంట్ కేర్ టేకర్) గా నియమించబడి, తక్కువ వేతనంతో ఎక్కువ కష్టపడి పేద విద్యార్థుల ఆరోగ్యం, ఉత్తమ ఫలితాలకు కారకులైన మీ మీ కష్టార్జితం ఎక్కడికి పోదు రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ గురుకుల సెక్రటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా గురుకుల విద్యాలయాల్లో ఏసిటీలుగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 280 మందిని ఎటువంటి నోటీసు లేకుండా నిర్ధాక్షిణ్యంగా తొలగించి మా కుటుంబాలను రోడ్డు మీద పడేశారని, నాడు పూర్వ విద్యార్థులుగా, విద్యావంతులుగా మమ్ములను గుర్తించి ఉపాధి చూపి, పేద విద్యార్థుల ఉన్నతికి పాటుపడే విధంగా అవకాశం కల్పించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సోమవారం హైదరాబాద్ లో ఏసిటీ ల రాష్ట్ర కమిటీ బృందం కలిసి తమ గోడును వెల్లబోసుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తానని, కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను విస్మరించారని, ఉత్తమ ఫలితాలతో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గురుకుల విద్యాలయాలను భ్రష్టు పట్టించేందుకు విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, కొంతమంది ఔట్సోర్సింగ్ సిబ్బంది, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 ఏండ్లుగా పనిచేస్తున్న 280 మంది ఏసిటీలను నిర్ధాక్షిణ్యంగా తొలగించి వారి కుటుంబాలను రోడ్డున పడేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాలయాలను మెరుగుపరచకుండా, పేద విద్యార్థులు చదువుకునేందుకు నిధులు కేటాయించకుండా కమిషన్ల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ పేర్లను వాడుకోవడం దుర్మార్గమన్నారు. పేద విద్యార్థుల చదువుకు, విద్యాలయాల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి జీతాలు ఇవ్వలేమంటూ తొలగిస్తున్నారని, అభివృద్ధి పేరుతో రోడ్లు, శంకుస్థాపనలకు వందల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారినే మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఏసిటీ ల కష్టార్జితానికి తగ్గట్టుగా రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు 100శాతం సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఏసిటీల కష్టాన్ని కనీసం గుర్తించగలిగితే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏసిటీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 'అసిస్టెంట్ కేర్ టేకర్' రాష్ట్ర అధ్యక్షులు పరణాందుల జయేందర్, ఉపాధ్యక్షులు బి కర్ణాకర్, కోశాధికారి బోటుక రాజు, నాయకులు రజిని, గిరిజ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఎరువులు, యూరియా కొరత లేదు.రైతులకు సరిపడే నిల్వలు ఉన్నాయి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎరువుల సంబంధ ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం.1077 లకు కాల్ చేయాలి
- యూరియా అక్రమ రవాణా జరగకుండా అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాం.
- సింగరేణి మండలం కారేపల్లి సహకార పరపతి సంఘం ఎరువుల విక్రయ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అక్షర విజేత ఖమ్మం:ః-
జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.సింగరేణి మండలం, కారేపల్లి లోని విశాల సహకార పరపతి సంఘం ఫెర్టిలైజర్స్ సేల్ పాయింట్ కేంద్రంను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా ఇస్తున్నారో పరిశీలించి వారి భూమి వివరములను లెక్క చూశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు రైతుల పక్షంగా పనిచేస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయవలెనని అధికారులను ఆదేశించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...ఖమ్మం జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, యూరియాకు ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని తెలిపారు. ఆగస్టులో కూడా మనకి యూరియా సరఫరా ఉంటుందని, కాబట్టి రైతులు కావాలసిన దానికంటే ఎక్కువగా యూరియాని ప్రస్తుతం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాకి కావల్సిన యూరియాను డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికార యంత్రాంగం, ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయిలో మాట్లాడి సరఫరా చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఎరువుల లభ్యత ప్రతిరోజు ట్రాక్ చేస్తున్నామని, ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల పైగా యూరియా అందుబాటులో ఉందని, మరో 2500 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, ఆగస్టు వరకు అవసరాలకు యూరియా సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు నెల అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అదనపు యూరియా అలాట్మెంట్ చేయాలని ప్రభుత్వం ను కోరామని తెలిపారు. ప్రతి సేల్ ఆన్ లైన్ ద్వారా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు, ఎరువులు ప్రక్కదోవ కాకుండా గట్టిగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని వివరించారు.ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు టోల్ ఫ్రీ నెం. 1077 కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

# కొమ్మేపల్లి గ్రామపంచాయతీ విధుల పట్ల నిర్లక్ష్యత వహించడంపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత...

అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ డి అనిత డివిజన్లో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శులు సరైన సమయపాలన , విధుల పట్ల నిర్లక్ష్యత వహించడం పై జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ రెవెన్యూ డివిజన్లో సమయ పాలన పాటించని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి డి.అనిత డివిజన్లో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శులపై వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినతి పత్రాలు అందజేస్తూ పంచాయతీ కార్యదర్శులు డి అనిత సమయపాలన పాటించకపోవడం సోమవారం వారి విధులను, ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తూ స్థానికంగా ఉండకపోవడం వల్ల ప్రజలు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని అదేవిధంగా దేవరకొండ రెవెన్యూ డివిజన్లో ఉన్నటువంటి గ్రామపంచాయతీ



కార్యదర్శి కూడా విధుల పట్ల నిర్లక్ష్యం సమయపాలన పాటించకపోవడం పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా గ్రామాలలో ఉండకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండవలసిన వీరే ప్రజలకు ప్రభుత్వంపై వ్యతిరేక భావన కలిగేలా చేస్తున్నారని వారి నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుందని ఇలాంటి వారిపై తక్షణమే విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు చేపట్టి ప్రజలకు న్యాయం చేయగలరని కోరారు.వరికుప్పల శ్రీను ఆర్మీ , పున్న వెంకటేష్ నేత , రెడ్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని కాగజ్ నగర్ మండల పరిషత్ అధికారులు

### ఎంపీడీవో తక్కువ సిబ్బంది ఉన్నారు ఆఫీసుకు అంటూ నిర్లక్ష్యమైన సమాధానం

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలైన కానరాని అధికారి సిబ్బంది . జూనియర్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్ తప్ప వేరే ఏ ఇతర సిబ్బంది లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఇబ్బంది పరుస్తుంది ఈ సమస్యపై పాత్రికేయులు జూనియర్ అసిస్టెంట్ని అడుగగా జూనియర్ అసిస్టెంట్ ఎంపీడీవో చరవాణిలో మాట్లాడగా పాత్రికేయులకు






చరవాని ఇవ్వమని నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చిన ఎంపిడిఓ అధికారి. డివిజన్ లో ఉన్న ఎంపీడీవో ఆఫీస్ పేరుకి మాత్రమే కానీ ప్రజల సమస్యలను పట్టించుకునే నాధుడే ఉండరూ పలు సమస్యల పైన వచ్చిన ప్రజలకు ఎలాంటి న్యాయం జరుగుతుందని చెప్పడానికి ఎంపీడీవో ఆఫీస్ నిదర్శనం. చుట్టుపక్కల గ్రామాల నుండి సమస్యలు పైన వచ్చిన ప్రజలు ఉదయము 11 గంటలు అయినా ఆఫీసర్ల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కాగజ్ నగర్ ఎంపీడీవో కార్యాలయం పరిస్థితి ఇలా ఉంది. ఇది ఇంత శోచనీయకంగా మారింది.

# కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన సమాచార చట్టం రక్షణ సమితి సభ్యులు...

అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ సమాచార హక్కు చట్టం–2005 మానిటరింగ్ కమిటీ సభ్యులను ఏర్పాటు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అనంతరం సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని అదేవిధంగా వారికి కమిటీ పట్ల దరఖాస్తు చేసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. అదే విధంగా సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారుల పారదర్శక జవాబుదారీతనాన్ని పెంపొందించుటకు జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా సమాచార హక్కు చట్టం ప్రతి సామాన్య మానవుడు అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత సమాచారానికై సంప్రదించాల్సిన చరవాణి నెంబర్లను కూడా అందులో పొందుపరచాలని ప్రతి రెండు నెలలకు ఒకసారి సమాచార హక్కు చట్టంపై సమీక్ష నిర్వహించి పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు



తీసుకోవాలని వల్ల సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వ అధికారులను జవాబుదారీతనం పెరిగి పాలనలో పారదర్శక సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామస్థాయి సెక్రెటరీ నుండి రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించి బాధ్యతాయుతంగా సమాచారం కోరితే సమాచారం ఇవ్వవలసిందిగా చట్ట ప్రకారం కోరిన వారికి తప్పక సమాచారం ఇచ్చే విధంగా అధికారులకు అవగాహన కల్పించాలని వారు కోరారు.వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి లు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

### ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ జనార్దన్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :
మర్కూక్ మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు దాత రెనో పాస్టర్ రబ్బర్ కంపెనీ అధినేత మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ మొగిలి జనార్దన్ రెడ్డి సౌజన్యంతో పాఠశాలకు సౌండ్ సిస్టం సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాములు గౌడ్ కు హైదరాబాద్ నుండి స్వయంగా వచ్చి సౌండ్ సిస్టం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనార్దన్ రెడ్డి పాఠశాల విద్యార్థులను చూసి ఆశ్చర్యపోయాడు. విద్యార్థుల ఏకరూప దుస్తులు క్రమశిక్షణ స్వాగతం పలికే విధానం విద్యార్థుల ప్రతిభను చూసి నేను 30 సంవత్సరాలుగా చాలా పాఠశాలలు సందర్శించాను. చాలా పాఠశాలలకు విరాళం కూడా అందజేశాను .కానీ అంగడి కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలను గురించి చాలా రోజుల నుండి మా వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే వాళ్ళతో పనితీరు గురించి విన్నాను.ఈరోజు స్వయంగా చూస్తున్నానని ఈ స్థాయిలో పది సంవత్సరాలుగా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నిలపగలిగిన ఉపాధ్యాయులకు పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న



డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఎస్ఎంసి కమిటీకి విద్యార్థులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. 10 ఏళ్ల కింద మూతబడుతున్న పాఠశాలని నేడు 250 పైబడి విద్యార్థులు చదువుతున్నారంటే పాఠశాల ఉపాధ్యాయుల శ్రమ అంతా ఇంతా కాదని అభినందించారు. సౌండ్ సిస్టం మాత్రమే కాదు పాఠశాలకు అవసరమైన సదుపాయాలను కూడా ప్రతి సంవత్సరం సమకూరుస్తానని ఇలాంటి వేదికలు నాకు ఎంతో ఇష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హారిక, సంతోషిమాత, చిన్ని కృష్ణ,మాజీ సర్పంచ్ శ్యాంసుందర్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాల్ రెడ్డి,వైస్ చైర్మన్ కనకయ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మై ఆటో ఇస్ సేఫ్

### మహిళలకు భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ వినూత్న చర్య

అక్షరవిజేత మహబూబాబాద్
మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు,జిల్లా పోలీస్ శాఖ త్వరలో ప్రారంభించబోయే క్యూ ఆర్ కోడ్ మై ఆటో ఇస్ సేఫ్ పై సోమవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం జిల్లాలోని ఆటో,రిక్షా,డ్రైవర్స్ అందరితో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య ట్రాఫిక్ ఎస్ ఐ అరుణ్ కుమార్ మరియు ట్రాఫిక్ సిబ్బంది మై ఆటో ఇస్ సేఫ్ అనే క్యూఆర్ కోడ్ స్టిక్కర్ల పై పూర్తి అవగాహన కల్పించి,టౌన్ పోలీస్ స్టేషన్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలని సూచిస్తూ రిజిస్ట్రేషన్ చేసుకునేవారు మీ వెంట ఆధార్ కార్డ్ ఆర్సి కార్డ్ రెండు పాస్ ఫొటోస్ మొబైల్ నెంబర్ తో టౌన్ పోలీస్ స్టేషన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆటో రిక్షాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు జత చేయ బడతాయి.వీటి ద్వారా ప్రయాణికులకు ముఖ్యంగా మహిళలకు,పిల్లలకు,వృద్ధులకు సురక్షితమైన,నిబంధనల మేరకు నడిచే రవాణా సేవలు అందించాలన్నది ముఖ్య ఉద్దేశమని రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాల కు క్యూఆర్ కోడ్ ద్వారా డ్రైవర్ పూర్తి బయోడేటా,రిజిస్ట్రేషన్ వివరాలు,ఎమర్జెన్సీ కాల్,ఎస్ఎంఎస్ ద్వారా తక్షణ సహాయం,ప్రస్తుతం ప్రయాణిస్తున్న ఆటో లైవ్ లొకేషన్ సమాచారాన్ని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్కు పంపించే వ్యవస్థ,తప్పుగా ప్రవర్తించిన డ్రైవర్ పై తక్షణ ఫిర్యాదు చేసుకునే అవకాశాలా వంటి సేవలు ఉంటాయి.ప్రయాణించే ప్రయాణికులు అధికారిక గుర్తింపు ఉన్న ఆటోలను మాత్రమే



ఎంచుకోవాలి,పరిమితికి మించి ప్రయాణించ కూడదు,డ్రైవర్ యూనిఫాం ధరించి ఉండి,క్యూఆర్ కోడ్ ఉండే ఆటోలకే ప్రాధాన్యం ఇవ్వాలి ఈ విధానం ద్వారా మహిళల భద్రత,మహిళలు ప్రయాణిస్తున్నప్పుడు అనుమానాస్పద డ్రైవింగ్,అసభ్య ప్రవర్తన వేధింపులు ఎదురైనప్పుడు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తక్షణమే ఫిర్యాదు చేయగలరు.సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం చేరి తక్షణ స్పందన కోసం ప్రత్యేకంగా లైవ్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయబడింది.ప్రమాదంలో ఉన్నవారి రక్షణ సులభం అవుతుంది.పోలీస్ శాఖ ప్రజలకు కొన్ని సూచనలు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలి.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ హిట్ అండ్ రన్ వంటి చట్టవ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఆటో డ్రైవర్ భద్రత,బాధ్యత సమాజ పట్ల కట్టుబాటుతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సర్వయ్య,ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్,కానిస్టేబుల్స్ ప్రశాంత్,అశోక్ డిటిఓ అధికారులు,పోలీసు సిబ్బంది,ఆటోయజమానులు,డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆవుల రాజిరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి !!

అక్షర విజేత, శివంపేట.
నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక సహకారంతో శివంపేట్ మండలంలోని శభాష్పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.గుండె నాగమ్మ కు 60,000మరికంటి మల్లమ్మ కు 47,500ఈ చెక్కులను శివంపేట్ మండల చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.





అనంతరం ఇదే గ్రామానికి చెందిన షేక్ జాన్ మియా భార్య ఇటీవల మరణించిన సందర్భంలో, వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు చింతల వెంకట్రామిరెడ్డి తన సొంత నిధుల నుండి 5,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు , నాయకులు యాదగిరి , గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సారథి కళాకారులకు డప్పు శిక్షణ శిబిర విజయవంతం

అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:
తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో గత నెల రోజులుగా హైదరాబాద్ మాధాపూర్లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన డప్పు శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షురాలు డాక్టర్ జి.వి. వెన్నెల ముఖ్య అతిథిగా హాజరై కళాకారులకు ధైర్యం, ప్రేరణ కలిగించారు. ఈ శిబిరంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 60 మంది కళాకారులు పాల్గొన్నారు. వారందరికి డప్పు వాయిద్యానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం, ప్రదర్శన నైపుణ్యం, ప్రజలతో మమేకం కావడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కళాకారులు తమ ప్రతిభను వినియోగించాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వి. వెన్నెల మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిక బృందాలుగా పనిచేసే కళాకారులు ప్రజల మధ్యకు చేరాల్సిన అవసరం ఉందనీ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు చేరవేయడంలో వీరి పాత్ర ఎంతో ముఖ్యమైనదనీ చెప్పారు. అందుకే ఈ శిక్షణ శిబిరం ద్వారా కళాకారుల నైపుణ్యాలను పదును పెట్టామని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న కళాకారులు తమ అనుభవాలను పంచుకుంటూ ఈ శిబిరం ద్వారా మాకు ఎంతో నూతన విజ్ఞానం లభించింది, ప్రజలతో సంభాషించడంలో ధైర్యం, డప్పుతో ఆకర్షించే నైపుణ్యం పెరిగిందనీ అన్నారు. ఈ అవకాశం కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు సభ్య కార్యదర్శులు పాల్గొన్నారు.





printed,published and owned by DR.B ANILKUMAR,@ 407 THARNAKA,HYDERABAD, Telangana state ,published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 ,Warangal Dist.Teangana state , EDITER DR.B.ANILKUMAR,RNI NO TELTEL/2021/81079,cell : 7702866885,vijethatelugudaily@gmail.com